**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

M.B.BHAVAN, 1-1-60/2,RTC X ROADS, HYDERABAD-20

☎ 040-27665011, 27665012, Fax: 040- 27601001

E-mail: email@cpimap.com

**శ్రీ ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డి గారు** **తేది: 16.12.2011**

**గౌరవ ముఖ్యమంత్రి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

**ప్రచురణార్థం:** ఈరోజు ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం విడుదల జేస్తున్నాం. – జె. జయరాం, ఆఫీస్ కార్యదర్శి

**విషయం** : గ్రామీణ ప్రాంతాలలో వైద్యసేవలందిస్తున్న 104 కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుట గురించి–

**ఆర్యా,**

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల వారికి వైద్య సేవలను అందించడానికి 104 అత్యవసర సేవలను ప్రభుత్వం 2008లో అందుబాటులోకి తెచ్చింది. ఈ సేవల ద్వారా మరణాల రేటును తగ్గించాలని, ఇతర వ్యాధులకు అత్యవసర చికిత్సను తక్షణం చేయడానికి ఈ పథకం ఉద్దేశించబడింది. చికిత్సతో పాటు అవసరమైన మందులు సరఫరా చేయడంతో ప్రజలకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా వుంటోంది. సకాలంలో చికిత్స అందించడానికి 475 వాహనాలు ఏర్పాటుచేసి, అవసరమైన టెక్నీషియన్స్, సిబ్బంది సమకూర్చడం జరిగింది.

ప్రజాప్రయోజనకరంగా వున్న ఈ పథకం సిబ్బంది కుదింపు, వాహనాలకు డీజిల్, అవసరమైన రిపేర్లు కల్పించకపోవడం, మందులు తగినన్ని అందుబాటులో వుంచకపోవడంతో నిర్వీర్యం అవుతున్నది. దీంతో ప్రజలు ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలలో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు.

104 లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు తమ సమస్యలైన వేతనాలు, ఉద్యోగుల కుదింపు మొదలగు వాటిపై గత నెల రోజులుగా సమ్మె చేస్తున్నారు. ప్రస్తుతం ఇందిరాపార్కు వద్ద నిరవధిక దీక్షలు చేస్తున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో వీరుఅందిస్తున్న వైద్యసేవలు ఆగిపోయాయి.

గ్రామాల్లో వైద్యసేవల అవసరాన్ని గుర్తించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి, నిరాహార దీక్షలను విరమింపజేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అభివందనములతో...

**(బి.వి.రాఘవులు)**

రాష్ట్ర కార్యదర్శి